## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాడి సాధించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మెదక్‌లో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఇప్పటికే ఓటరు జాబితా ప్రకటించినందున ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో, లేవో సరి చూసుకోవాలన్నారు. ఒకవేళ ఏమైనా తప్పిదాలు ఉంటే ఫారం-8 నింపి సవరణ చేసుకునే అవకాశం ఉందన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం-6 నింపి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు వెబ్‌సైట్, ఓటర్ హెల్ప్ మొబైల్ యాప్ ద్వారా ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఏదైనా వివరాలకు, సందేహాల నివృత్తికి ఎన్నికల కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950లో సంప్రదించాలని దయాసాగర్ సూచించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్



**హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబరు6, ప్రభాతవార్త :** కార్మికుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని 17వ వార్డులో రూ 10లక్షల వ్యయంతో నిర్మించనున్న భవననిర్మాణ కార్మిక టీపీ సంఘం భవనానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దేశంలో ఎక్కడా లేని విదంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెం కన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ వల్లపు రాజు, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్ పాల్గొన్న అధికారులు

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్, ఎమ్మెల్యే అధికారులకు ఆదేశం

**జహీరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** అమలులో ఉన్న పెండింగ్ పనులను త్వరిగ గతిన వేగంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు సూచించారు. బుధవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలు తన్నుకుని వస్తున్నందున అర్ధాంతరంఆ ఆగిపోయిన పనులను వెంటనే పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పనులు పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఎస్‌ఈ రఘువీర్‌ను ఆదేశించారు. పట్టణంలోని ఐడిఎస్‌ఎంటి కాలనీలో కోర్టు కేసులులేని ఇళ్ల స్థలాలకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు, విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. కోహీర్ మండలంలోని వెంకటాపూర్‌లో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, టిఎస్‌ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మిషన్ భగీరథ ఎస్‌ఈ రఘువీర్, ఆర్‌డిఓ వెంకటారెడ్డి, నమ్సీ స్పెషల్ ఆర్‌డిఓ రాధాబాయి, మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి, విద్యుత్ శాఖ డీఈ, ఏఈలు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గౌడ నిత్యాన్నదాన సత్రంకు కేటాయించిన స్థలం మాకే ఇప్పించాలి



మంత్రి హరీష్‌రావుకు సమస్యను వివరిస్తున్న నాయకులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండల కేంద్రంలో గత 8 యేండ్ల క్రితం సర్వేనంబర్ 223/11లో గౌడ నిత్యాన్నదాన సత్రంకు కేటాయిం చిన 10 గుంటల ఖాళీ స్థలాన్ని తిరిగి ఇతరులకు కేటాయించకుం డా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం గౌడ సంఘం ప్రతినిధులు హైదారాబాద్‌లోని కోకపేట్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయ కులు గౌడ నిత్యాన్నదాన సత్రంకు కేటాయించిన స్థలాన్ని చదును చేసి బోరు వేసి పలు మార్లు సమావేశాలు సైతం నిర్వహించామని మంత్రికి వివరించారు. ఈ మధ్య కాలంలో తమకు కేటాయించిన స్థలాన్ని ఇతర సామాజిక వర్గానికి కేటాయించడానికి కుట్రలు చేస్తున్నారని మంత్రికి తెలిపారు. వెంటనే మంత్రి హరీష్‌రావు స్పందించి గౌడ నిత్యాన్నదాన సత్రంకు కేటాయించిన భూమిని వారికే దక్కేలా చూడాలని ఇతరులకు కేటాయించే ప్రసక్తిలేదని కలెక్టర్‌కు ఫోన్‌లో విన్నవించినట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావుకు గౌడ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు ముత్యం నర్సింలుగౌడ్, మెరుగు కృష్ణగౌడ్, పచ్చిమడ్ల స్వామిగౌడ్, బత్తిని నర్సింలుగౌడ్, తాళ్లపల్లి రాజుగౌడ్, బుడిగే గురువయ్యగౌడ్, ముత్యం పర్శరాములుగౌడ్, ముత్యం విజయ్‌కుమార్‌గౌడ్, శివలింగు రమేష్‌గౌడ్, కొయ్యడ నరేష్‌గౌడ్, పచ్చిమడ్ల కనకయ్యగౌడ్, బూరుగు శ్రీనుగౌడ్, ఐలయ్య, ఎల్లయ్య, శ్రీను, మెరుగు బాలరాజు, బూర్గు శీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**మెదక్ అర్బన్, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులను చూసి కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. గార్డెనింగ్ కోసం చెట్లు నాటాలని మున్సిపల్ డీఈని ఆదేశించారు. ఫర్నిచర్‌కు డబ్బులు అవసరం ఉన్నాయని కోరగా సీబీఎఫ్ నిధుల నుండి సమకూరుస్తామని, సీఎస్‌ఆర్‌న ఇధుల నుండి కూడా ప్రయత్నిస్తామన్నారు. కన్‌స్ట్రక్షన్ డీఈ అన్సార్ అలీని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిరుద్యోగ అభ్యర్థులు అధిక సంఖ్యలో వస్తున్నందున పాత భవనంలో ఇబ్బంది పడుతున్నారని, త్వరగా పూర్తి చేసి పది రోజుల్లో కొత్తన భవనాన్ని ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్. వంశీకృష్ణ, సిబ్బంది కె. నరేందర్‌రెడ్డి, ఎం. శంకర్, జే. యాదగిరి, అన్సార్ అలీ తదితరులు ఉన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రంలో కృత్తికా నక్షత్ర మహోత్సవం

**వర్గల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం ఆవరణలోని శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రంలో బుధవారం కృత్తికా నక్షత్ర మహోత్సవం అత్యంత వైభవం గా జరిగింది. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడంతో పాటు స్వామివారి నామంతో భస్మార్చనలను నిర్వహించారు. తీర్థప్రసాదాలుమహాప్రసాదం అందజేశారు.

# కంపుకొడుతున్న పల్లెలు

**గ్రామాల్లో సమస్యలు..**
**పట్టణాల్లో పంచాయతీ కార్యదర్శులు**
**పట్టించుకోని సర్పంచ్‌లు.. రోగాలపాలవుతున్న ప్రజలు**
**అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు**



**టేక్మాల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** పల్లెల అభివృద్ధే ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణా ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూంది. ఆ అభివృద్ధిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను ప్రభుత్వం అధికార యాంత్రాగాన్ని నియమించింది. కాగా పర్యవేక్షించాల్సిన పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పట్టాణాల్లో ఉంటూ గ్రామాల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాదనిలేని నిజం. టేక్మాల్ మండల పరిధిలోని 29 గ్రామ పంచాయితీలున్నాయి. 27 మంది గ్రామ పంచాయితీ కార్యదర్శులున్నారు. రెండు గ్రామ పంచాయితీలల్లో కార్యదర్శి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకోక పోవడంతో పాటు గ్రామ పంచాయితీలకు చుట్టం చూపుగా ఉదయం 11 గంటలకు, లేదా ఒకరోజు తప్పించి మరో రోజు చుట్టం చూపుగా రావడం, రెండు గంటలు గ్రామ పంచాయితీల్లో ఉంటే మండల కేంద్రాల్లో పని ఉందంటూ వెళ్లి అక్కడ మండల కార్యదర్శులు మాట మంతీలతో కాలయాపన చేసి మధ్యాహ్నం 2 గంటలకే ఇంటిదారి పడుతున్నారు. పంచాయితీ కార్యదర్శులు డ్యూటీ రోజు కేవలం సుమారు 4 గంటలు విధులు నిర్వర్తిస్తూ మమ అనిస్తున్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ కరువై పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా తయారైంది. మండలంలోని గ్రామాల్లో ప్రతి రోజు తీయాల్సిన చెత్త చెదరాలను రోజు తప్పించి రోజు ఇష్టానుసారంగా తీస్తున్నారని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఎందుకని సంబంధీత సర్పంచ్‌ల ను ప్రశ్నిస్తే బిల్లులు రావడం లేదన్నారు. దీంతో గ్రామాల్లో ని వీధుల్లో చెత్త చెదరాలు ఎక్కడిక్కడే దర్శనమిస్తూ కంపుకొడుతు దోమలు విహారం చేస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయితీ కార్యదర్శులు పట్నాల్లో మాకాం పెట్టి పల్లే సమస్యలను ప్రజల అవసరాలను పక్కన బెట్టి నిర్లక్ష్యపు విధులు నిర్వర్తిస్తున్న పట్టించుకున్ననాథుడే లేరు. ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ పథకాల వివరాలను తెల్పిందుకు అందుబాటులో లేకపోగ వారి సంతకాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయ గ్రామాల ప్రజలు అంటున్నారు. గ్రామాలన్ని అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా అస్తవ్యస్తంగా మారి ప్రజల పాలిట శాపంగా మారింది. ఈ విషయంపై నిర్లక్ష్యం ఏంటని కార్యదర్శులు స్థానికంగా ఉండాలని అనడంతో ఎంపిడిఓతో గత మూడు రోజులుగా విధులకు దూరంగా ఉంటూ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు ఎంపిడిఓ కింద పనిచేయలేమని ఫిర్యాదు చేశారు. ఏది ఏమైనా ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం కింది స్థాయి ఉద్యోగులు విధుల్లో పని చేయక తప్పదు. మీ పట్టింపులతో గ్రామీణా ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు. ఇకనైనా అధికారులు గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ, వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

### ఎంపిడిఓ భారతీ వివరణ

పై విషయమై ఎంపిడిఓ భారతీని వివరణ కోరగా పంచాయితీ కార్యదర్శులు విధుల సమయం ఉదయం 8 గంటలకు గ్రామ పంచాయితీలకు రావాలని మధ్యాహ్నం 3, గంటల వరకు విధుల్లోనఉండాలని జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలున్నాయన్నారు. అలా ఎవరు చేయడం లేదని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై జిల్లా ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంచాయితీ కార్యదర్శుల, మా మధ్య వ్యక్తి గత గొడవలు ఏం లేవంటూ దాటవేశారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణపై తాను విచారణకు సిద్దంగా ఉన్ననని ఎంపిడిఓ భారతీ అన్నారు. అవినీతి చేసి ఉంటే ఏశిక్షకైనా తాను సిద్దంగా ఉన్ననన్నారు.

## కొమురవెల్లి రైల్వే స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వివరించిన మంత్రి తన్నీరు హరీష్‌రావు



దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నుంచి తిరుపతి, బెంగళూర్‌కు రైళ్ల ప్రారంభించడంతో పాటు ప్యాసింజర్ రైలు నడపాలని రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎంను కోరారు. బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లాలో రైల్వే పెండింగ్ పనుల పై సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్‌ను కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా నిర్మి ంచిన సిద్దిపేట రైల్వే లైన్ ఈ నెల 15న రైల్వే సేఫ్టీ కమిషనర్ పరిశీలన పూర్తి కాగానే ప్యాసింజర్ రైళ్లను ప్రారంభించాలని కోరారు. అలాగే హైదారబాద్ నుంచి సిద్దిపేటకి పుష్ పుల్ రైల్‌ను ప్రత్యేకంగా ప్రారంభించాలన్నారు. పటాన్‌చెరు ఎదులవాగులపల్లిలో గూడ్స్ టెర్మినల్ త్వరగా పూర్తి చేయాలని కోరారు. కొమురవెల్లి మల్లన్న అలయం వద్ద కొత్త రైల్వే స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. మాసాయిపేట రైల్వే పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత త్వరితగతిన సిద్దిపేట రైల్వే లైన్ పూర్తి అయిదంటే రాష్ట్ర ప్రభుత్వం వేగంగా భూ సేకరణ చేసి రైల్వే శాఖకు ఇవ్వడం వలనే సాధ్యమైందన్నారు. తెలంగాణలో నిర్మించనున్న ఔటర్ రింగ్ రైల్వే ప్రాజెక్టులో మెదక్, సిద్దిపేటను కలపాలని కోరారు. త్వరలోనే రైల్వే బోర్డును కలస్తామన్నారు. మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎంపి చేసిన ప్రతిపాదనలను వెంటనే రైల్వే బోర్డుకి పంపిస్తామని జిఎం తెలిపారు.

## ప్రమాదపు అంచున ఎర్రచెరువు కట్ట

**మరమ్మతులు చేయించినా ఫలితం శూన్యం**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**
**భారీగా నష్టపోతున్నామని వాపోతున్న రైతులు**
**తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



ఎర్ర చెరువు కట్ట ప్రవాదాన్ని చూపుతున్న రైతులు

**గుమ్మడిదల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** లక్షల రూపాయలు వేచించి చేయించిన చెరువు కట్ట మరమత్తులు కేవలం అతికొద్ది రోజుల్లోనే మళ్లీ పురాతన స్థితికి చేరుకున్నాయి. గుమ్మడిదల మండల కేంద్రంలోని అతిపెద్ద ఎర్రచెరువు ప్రమాదస్థితికి చేరుకుంది. గతంలో 20 లక్షలకు పైగా మళ్లీ ఇటీవలే 15 లక్షలకు పైగా నిధులతో చెరువుకట్టను మరమ్మత్తులు చేయించారు. అయినప్పటికీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గతంలో కూలినచోటే మరోసారి చెరువుకట్ట కూలింది. పనుల్లో కేవలం నాయకులు, అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగానే ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని 30 లక్షలకు పైగా నిధులను వృధాగా పోయాయని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా దీనికి ఆనుకొని ఉన్న సమీపపంట పొలాల రైతులు సైతం నష్టపోతున్నారు. చెరువు కట్టకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 62 లోగల రైతులు సుమారు ఒక ఎకరం వరకు తమ భూమిలో కట్ట కూలడంతో పంటను పండించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు ఎన్నిసార్లు మరమ్మత్తులు నిర్వహించిన ఫలితం శూన్యంగా మారుతుందని...మళ్లీ అతి కొద్ది రోజుల్లోనే కట్టకూటి తమ పంటపొలాల్లో భారీగా మట్టి జమ కావడంతో తమకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంటుందని అందేకాక భారీగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు శాశ్వత మరమత్తులు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎర్రచెరువు కట్టకు గనుక ప్రమాదమే వాటిల్లితే చెరువుకింది సుమారు మూడు చెరువులు మూడు గ్రామాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రైతులు మద్దెటి బిక్షపతి, మద్దెటగి వీరస్వామి, మద్దెటి మల్లేష్, మద్దెటి చిన్న మల్లేష్, మద్దెటి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సవాల్ స్వీకరిస్తున్నా.. ఏడుపాయలకు రండి

### ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** రాజకీయంగా ఎదుర్కోలేక తనపై నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని భారాస రాష్ట్ర, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. భారాస అధికారంలోకి వచ్చిన తరువాత మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషి ఫలితంగా నియోజకవర్గంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఏడుపాయల ఈవో అక్రమాలకు పాల్పడితే తనకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఉద్దేశ్య పూర్వకంగా తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు అక్రమాలకు పాల్పడితే సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి శాఖాపరంగా తగు చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. తనపై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తాను ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, వన దుర్గామాత ఆలయం వద్ద తడిబట్టలతో ప్రమాణం చేసేందుకు సిద్ధమని, తనపై ఆరోపణలు చేసిన వారు గురువారం (07-09-2023) ఉదయం 8 గంటలకు ఏడుపాయలకు రావాలని దేవేందర్‌రెడ్డి సవాల్ విసిరారు.



ఆభరణాలు చూపిస్తున్న ఆంజనేయ శర్మ

## ఆంజనేయ స్వామి ఆభరణాలు భద్రంగా ఉన్నాయి

### ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ

**శివ్వంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాలోనే శివ్వంపేట మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారికి భక్తులు సమర్పించిన మిశ్రమ వెండి కానుకలు దేవస్థానం ఆధీనంగా భద్రంగా ఉన్నాయని దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మిగితా కొన్ని కానుకలు నర్సాపూర్‌లోని మంజీరా గ్రామీణ బ్యాంకులో ఉన్నాయని, బీవీఆర్‌ఐటీ కాలేజీ యాజమాన్యం బహుకరించిన బంగారు గొలుసు ఈవో వద్ద ఉంటే మేము సూచించిన ప్రకారం శివ్వంపేట ఇండియన్ బ్యాంక్ లాకర్‌లో భద్రపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా దేవాలయం వద్ద అన్నప్రసాదం చేసే భక్తుల నుండి వస్తు రూపకంగానే ఎక్కువ తీసుకోవడం జరుగుతుందని, ఒకవేళ ఎవరైనా ఎలాంటి నగదు రూపంలో ఇచ్చినా నర్సాపూర్‌లోని స్టేట్ బ్యాంక్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. భక్తులు పూర్తి సహకారం అందించాలని, ఆందోళన అవసరం లేదని ఆంజనేయ శర్మ చెప్పారు. వెండి, బంగారు ఆభరణాలతో పాటు ధనం కూడా భద్రంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ తదితరులు ఉన్నారు.

## ఎవరీ నయిమ్...?

### కౌన్సిలర్‌ను మాఫియాడాన్‌తో పోలుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు... అయ్యప్ప దేవాలయంపై కూడ... పేటలో చర్చనియాంశమైన పాలకమండలి వ్యవహారం

**రామాయంపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రామాయంపేటలో నిర్మించిన అయ్యప్ప దేవాలయం విషయంలోనూ, స్థానిక మున్సిపల్ పాలకమండలి సభ్యుల్లో ఒకరి మీద తీవ్రమైన ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టింగులు రామాయంపేట పట్టణంలో హల్‌చల్ అవుతున్నాయి.... ఎవరి నోట విన్నా మున్సిపల్ కౌన్సిలర్ గురించి, అయ్యప్ప దేవాలయం గురించే చర్చించుకోవడం గమనించదగ్గ విషయం. మున్సిపల్ పాలక మండలిలో ఉన్న ఒక కౌన్సిలర్ చిరు వ్యాపారస్తులను వేదింపులకుగురి చేస్తున్నాడని, సోంత గ్రామంలో తన సోంత దుకాణాన్ని కిరాయికి ఇవ్వాలన్నా అతని అనుమతి కావాలని, పట్టణంలో ఎక్కడైనా కంకర కుప్పలు, ఇసుక కుప్పలు పోస్తే నయిమ్ టాక్స్ వినిపిస్తున్నాయంటూ ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న కౌన్సిలర్ నయింతో పోల్చడం గమనించ దగ్గ విషయం. అలాగే మున్సిపల్ పరిధిలో ఉన్న అయ్యప్ప దేవాలయానికి చాలా మంది దాతలు విరాళాలు ఇచ్చారని, అయితే దేవాలయం నిర్వహణ, ఎవరు బాధ్యతలు తీసుకున్నారు. దేవాలయం గురించి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు కమిటీ ఏర్పాటు చేయమపోవడం బాధాకరమైన విషయం అని బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన సురేష్ నాయక్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో చర్చ మొదలైంది.... దేవాయలంలో ఆధ్వర్యంలో లక్షల రుపాయల చిట్టిలు జరిగాయని, చిట్టీ వేసిన కొంత మందికి డబ్బులను తిరిగి ఇవ్వలేదని, వారు చెప్పుకో వడానికి భయపడుతున్నారని, ఈ విషయంలో తాను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని సురేష్ నాయక్ వెల్లడించారు. కొంత మంది వ్యక్తులు గుడి, గోపురాల పేరు మీద దోచుకుంటున్నారని, వీరు ప్రజలకు ఏమి సేవ చేస్తారని ఆయన ప్రశ్నించారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఒక కమిటీని వేయకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ నిర్మాణానికి ఎన్ని లక్షలు ఖర్చు అయ్యాయి. ఎంత మంది దాతలు, భక్తులు విరాళాలు ఇచ్చారు. చిట్టిల రూపంలో గుడికి ఎంత ఆదాయం వచ్చింది అనే విషయాలలో స్పష్టత రావాల్సి ఉంది. అయ్యప్ప స్వామి దేవాలయం విషయంలో భక్తులకు ఉన్న అనుమాలను నివృత్తి చేయకపోవడంతో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ అవుతుంది. ఈ విషయమై ప్రజలు గుస గుసలాడుకోవడం గమనించదగ్గ విషయం.

## బిఆర్‌ఎస్ పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ

**మర్కుక్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి నుండి యాదాద్రికి విడిసి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ భాగ్యబిక్షపతి, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజులు చేపట్టిన పాదయాత్రను బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విడిసి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎర్రవల్లి గ్రామం నుండి గతంలో పలుమార్లు కొండపోచమ్మ, యాదాద్రి లక్ష్మినృసింహ్మాస్వామి దేవాలయాలకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో గజ్వేల్ నుండి సిఎం కెసిఆర్ పోటీచేసి లక్షకు పైగా మెజార్టీగా భారీ విజయం సాధించి మూడోసారి ముఖ్యమంత్రి అవ్వాలని ఆకాంక్షిస్తూ యాదాద్రికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ఎర్రవల్లి విడిసి కమిటీ చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బిఆర్‌ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. యాదాద్రి లక్ష్మీనృసింహ్మాస్వామి ఆశీస్సులతో సిఎం కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలను దేశ ప్రజలు ఆహ్వానిస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు గీసు మల్లేశం, నవీన్, నాయకులు బాబు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల మనిషి స్వర్గీయ సంగమేశ్వర్‌రెడ్డి

**-నేడు హైద్రాబాద్‌లో అంత్యక్రియలు**

**పాపన్నపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** జిల్లా రాజకీయాల్లో 4 దశాబ్దాల చరిత్రలో భాగస్వామ్యం కల్గిన సంగమేశ్వర్‌రెడ్డి ఇక లేరన్న నిజాన్ని నమ్మలేకపోతున్నామని, రెడ్డి సంఘానికి తీరని లోటని మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడీల శేషశయనరెడ్డి విచారం వ్యక్తం చేశారు. మండలంలోని యుసూఫ్‌పేట గ్రామానికి చెందిన కొండారెడ్డిగారి సంగమేశ్వర్‌రెడ్డి రాజకీయ నాయకుడిగా, ప్రజల మనిషిగా పేరును గడించుకున్నారని కొనియాడారు. మెదక్ సమితి అధ్యక్షులుగా సేవలు అందించిన కాలంలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పిం చారని గుర్తు చేశారు. మాజీ మంత్రి స్వర్గీయ కరణం రామచంద్రారెడ్డికి గురువుగా, కరణం రామచంద్రారావు శాసన సభ్యుడిగా గెలుపులో సంగమేశ్వర్‌రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ తొలి ఉద్యమ తరుణంలో సంగమేశ్వర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. అన్ని వర్గాల్లో ఆర్థిక పురోగతే అభివృద్ధి అని నమ్మిన సంగమేశ్వర్‌రెడ్డి అంత క్రీయలు గురువారం హైద్రాబాద్‌లో జరుపుతున్నట్లు సంగమేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## చింత ప్రభాకర్‌ను గెలిపించుకుందాం

**-బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు**



సదాశివపేటలో సమావేశం అయిన బిఆర్ఎస్ మైనార్టీ నేతలు

**సదాశివపేట, సెప్టెంబురు 6, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌ను గెలిపించుకుని శాసన సభ తలుపులు తట్టేలా చేయలని బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బుదవారం తీర్మానించుకున్నారు. బుధవారం పట్టణంలోని అతిథి గృహంలో మైనార్టీ నాయకులు అక్బర్ హుస్సేన్‌ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో చోటు చేసుకున్న పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని, చింత ప్రభాకర్ శాసన సభ మెట్లు ఎక్కేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అక్కర్ హుస్సేన్, ఆయుబ్ ఖాన్, జలీల్, సరుద్, ఖమీల్, యాదుల్, ఖాజా, జాంగీర్, శఫీ, ఖాజా, నసీర్, రోషన్, రఫీ, అలీం, ఆయూర్ ఖురేషి, వాజీద్, జాకీర్ పాల్గొన్నారు.

## వివాదానికి దారి తీసిన సోషల్ మీడియా పోస్టులు

**ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ యువకుడు**



భాస్కర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, సెప్టెంబురు 6, ప్రభాతవార్త :** సోషల్‌మీడియాలో పోస్టుల కారణంగా వ్యక్తి ఆత్మహత్య యత్నానికి దారితీసిన ఘటన జిన్నారం మండల పరిధిలో చోటుచేసుకుంది. జిన్నారం మండలం మంగంపేట గ్రామానికి చెందిన భాస్కర్ అనే యువకుడు ఇటీవల సోషల్ మీడియా గ్రూపులో పలు పోస్టులను పోస్ట్ చేశాడు. దీని కారణంగా పలువురు భాస్కర్‌ను వ్యక్తిగతంగా హెచ్చరించడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. ప్రస్తుతం పటాన్చెరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బుధవారం బాధితుడుని పరామర్శించాడు. వైద్యులను ప్రస్తుత పరిస్థితి అడిగి తెలుసుకుని..బాధితుడుకి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ వ్యక్తి ఆత్మహత్యకు ప్రేరేపించేలా బహిరంగంగా దూషించి అవమానించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెనన ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, మంగంపేట్ నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిచే జైలుకే

**-హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్**

**హుస్నాబాద్, సెప్టెంబరు6, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని సీఐ ఎర్రల కిరణ్ హెచ్చరించారు. బుధవారం రోజున హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడన వాహన దారులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహన దారులు ప్రయాణం చేసేటప్పుడు వాహనాలకు సంబందించిన దృవపత్రాలను తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల దేశంలో సంవత్సరానికి 1లక్ష 50వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. మైనర్లు, లైసెన్స్ లేని వారికి వాహనదారులు తమ వాహనాలు ఇచ్చి ప్రమాదానికి కారణమైతే తల్లితండ్రులు, వాహన దారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుం దన్నారు. ఎస్ఐమహేష్, ఏఎస్ఐ మనెమ్మ, హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకలు



హుస్నాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకల దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబరు6, ప్రభాతవార్త**

పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శిశుమంధిర్ పాఠశాల, నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం రోజున శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆయా పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణా గోపికల వూషధారణలో సాంప్రదాయ నృత్యాలతో అందరిని అలరించారు. అనంతరం కృష్ణుడు మానవాళికి ఉపదేశించిన కర్తవ బోదనను గుర్తుచేసుకున్నారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ కరస్పాం డెంట్‌లు బుర్ర రాజేందర్, అల్లె శైలేందర్, నాయిని నరసింహారెడ్డి, ఏనుగు రథసురేందర్‌రెడ్డి, గట్టు రమాదేవి, గంగావేని రమేష్, వినిష్‌కుమార్, జయ పాల్గొన్నారు.

**ఎంఎస్ఎంఈ ఉనికిని విస్తరించేదుకు చర్యలు**

ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ తమిళనాడులో తన ఉనికిని విస్తరించేందుకు చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి నారా యణన్ టీరాణే కౌన్సిల పై విశ్వాసం వ్యక్తం చేశారు. వెనుకబడిన పారిశ్రామికవేత్తలకు పథకాల ప్రయోజనాలను అందించడం కొత్తపారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వ సంస్థలతో కలిసి పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ బిజినెస్ స్కేల్ అప్ సమ్మిట్‌ను చెన్నై క్రౌన్‌ప్లా జా హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి కౌన్సిల్ ప్రయత్నాలను ప్రశంసించారు.

# ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు నిధులను ఉపయోగించుకోవాలి : ఎంపిపీ, జెడ్పీటీసీ




సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

**కొల్చారం, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** మెదక్ ప్రగతి శంఖారావ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నిధులు మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయితీకి 15 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, వాటిని సర్పంచులు గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని కొల్చారం ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాలలు అన్నారు. బుధవారం కొల్చారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెజారిటీ సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు పంచాయితీ రాజ్ ఏఈ ఇర్ఫాన్ హుస్సేన్, ఇరిగేషన్ ఏఈ మహేష్, వ్యవసాయ అధికారిణి శ్వేత, ఉపాధి ఏపీవో మైపాల్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం సుశిల్వ, ట్రాన్స్‌కో ఏఈ హైమద్ అలీ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరత, టీఎస్ ఆర్టీసీ, కొల్చారం, రంగంపేట గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, వెట్నరీ, విద్యా శాఖ తదితర శాఖల అధికారులు తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. వ్యవసాయ అధికారిణి శ్వేత మాట్లాడుతూ రైతు రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగుతుందని, కొంత మంది రైతులకు 1 లక్ష 10 వేల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. బ్యాంక్ అధికారులు కొంత మంది రైతుల ఖాతాలను నిలిపివేయడం వల్ల రుణమాఫీలో కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 15 లక్షల చొప్పున ప్రతి గ్రామ పంచాయితీకి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో శాశ్వతంగా గుర్తుండే పనులను చేస్తే సర్పంచిలకు గుర్తింపు వస్తుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు వరి పంటనే పండిస్తున్నారని, పండ్ల తోటల పెంపకం వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, తహశీల్దార్ మహమ్మద్ గఫార్ మి యా, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్, ఏఈలు సురేష్, శ్రీకాంత్, మహేష్, మహమ్మద్ అలీ, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు బండి సుజాత రమేష్, నెల్లి కిష్టయ్య, శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, తిరుణగారి గోదావరి, వెంకట రాములు, వెల్మకన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీలు ఆరుట్ల ఎల్లయ్య, భాగ్యలక్ష్మీ, లలిత రాంచందర్, మండల కోఆప్షన్ సభ్యులు దూదేకుల మౌలానా సాబ్, సొసైటీ చైర్మన్లు చిన్నారం ప్రభాకర్, మన్నె రాములు, కొల్చారం ప్రధానోపాధ్యాయులు నర్సింలు, వ్యవసాయ అధికారిణి శ్వేత కుమారి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక నిర్ణయాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలి

**-టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్**

**మనూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** "దప్పికేసినప్పుడే బావి తవ్విన చందంగా" ప్రభుత్వ పాఠశాలలకు ముందస్తుగా కాకుండా అప్పటికి అపఉ్పడే ఆకస్మిక సెలవుల ప్రకటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాట్లు పాడాల్సి వస్తోందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల రాంచదర్‌లు అయోమయం వ్యక్తం చేశారు. బుధవారం శ్రీనివాస్, రాంచందర్‌లు మాట్లాడుతూ వర్షాలు ఎప్పుడు పడతాయో వాతావరణ శాఖ ముందస్తుగానే ప్రకటన చేస్తోందని, వాతావరణ శాఖ ప్రకటనలకు అనుసరించి ప్రభుత్వం ముందస్తుగానే సెలవులు ప్రకటిస్తే సమస్యలకు గురికావాల్సి అవసరం ఉండదని గుర్తు చేశారు. గత మాసంలో వర్షాలు కురిసిన తరుణంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ విద్యాశాఖ మంత్రి ట్విట్టర్‌లో పోస్టు చేస్తే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. వానలు కురుస్తుండగా వానలో తడుస్తూ తమ చిన్నారులను పాఠశాలకు తీసుకువచ్చాక పాఠశాలకు సెలవు అని తెలియడంతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఉసూరు మంటూ తిరిగి అదే వానలో తడుస్తూ తమ తమ ఇండ్లకు చేరుకోవాల్సిన దయనీయ స్థితి నెలకొంటోందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున అర్బాయిన్ కారణంగా ముందస్తు అకాడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించిన ఐచ్చిక సెలవును గురువారానికి మారుస్తూ రాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అప్పటికే అన్ని మండలాలు, పాఠశాలల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు సెలవు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సెలవును సైతం ప్రభుత్వం ఆకస్మికంగా రద్దు చేయడంతో తీవ్ర గందరగోళం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. వాయిదా వేసుకున్న ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ సైతం అప్పటికి అప్పుడు కొనసాగించాల్సి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల బుధవారం సమయానికి పాఠశాలకు వెళ్లాలనే ఆత్రుతలో ఉన్న సూర్యాపేట జిల్లాలో భార్యభర్తలైన ఉపాధ్యాయులు బడికి వెళ్లే తరుణంలో లారీ గుద్దుకొని ఉపాధ్యాయురాలు తిరిగిరాని లోకాలకు చేరిపోగా ఉపాధ్యాయులు ఆసుపత్రిలో చేరాల్సిన దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలి మృతితో ఉపాధ్యాయ లోకాన్ని తీవ్రంగా కలిచివేసిందని, విచారం వ్యక్తం చేశారు. ఇకనుంచైనా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కల్గకుండా ప్రభుత్వం ముందస్తుగానే సెలవును ప్రకటిచండం, సెలవును రద్దు చేయడం చేయాలని అప్పటికి అప్పుడు సెలవులు ప్రకటించడం, సెలవును రద్దు చేయడం చేయకూడదని అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యా సంవత్సరాన్ని కొనసాగించాలని, మార్పులు అనివార్యమైతే ఆకస్మికంగా కాకుండా ముందస్తుగా నిర్ణయాలు తీసుకోవాలని నాగారం శ్రీనివాస్ సూచించారు.

## కొండారెడ్డిగారి సంగమేశ్వర్‌రెడ్డికి ఘననివాళులు



సంగమేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు కొండారెడ్డిగారి సంగమేశ్వర్‌రెడ్డి మరణ వార్త తెలుసుకొని బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ క్యాక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రగౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు బక్కవారి శివ, జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కల్కి నాగరాజు, మెదక్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంకోచి రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు లోకేష్, వేణు, సన్నీ, మంగలి రమేష్, ఐటీ సెల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకులు సంగమేశ్వర్‌రెడ్డి లేని లోటు బాధాకరమని, పార్టీకి వారు విశిష్ట సేవలు అందించారని తెలిపారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న రెండు గ్రామాల ప్రజలు

## తడ్కల్ మండలంలో మా గ్రామాలు చేర్చొద్దు

**రోడ్డెక్కిన సుక్కల తీర్థ్, గాజుల్ పాడ్ గ్రామస్తులు**

**కంగ్టి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పాటు చేసే తడ్కల్ మండలంలో తమ గ్రామాలను కలపవద్దని కంగ్టి మండలంలోని సుక్కల్ తీర్థ్, గాజుల్‌పాడ్ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఆయా గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్థులు మాట్లాడుతూ కంగ్టి మండలంలో ఉన్న తమ గ్రామాల నుంచి కంగ్టికి వెళ్లాలంటే 10 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుందని, నూతనంగా ఏర్పాటు చేసే తడ్కల్ మండలంలో మా గ్రామాలు కలిపితే చుట్టూర తిరగి 20 కిలోమీటర్లు పోవాల్సిన దుస్థితి నెలకొంటుదని విచారం వ్యక్తం చేశారు. ఆయా గ్రామస్థులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ ఇంచార్జి బొర్గి సంజీవ్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో గౌస్, విఠల్ మేస్త్రీ, గోపాల్, మోహన్, శ్రీను పాటిల్, దిలీప్ పాటిల్, నాందేవ్, తూక గొండ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దశంకరంపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కృష్ణ తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త:**

పెద్దశంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్.. సంస్కార్ విద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించిన వేడుకల్లో చిన్ని కృష్ణుల.. గోపికల రూపంలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. సంస్కార్ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణ తులాభారం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మ వృత్తాం.. శ్రీ కృష్ణుడు మనకు అందించిన భగవద్గీత గురించి వివరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మన పండుగలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, భవిష్యత్ తరాల వారికి ఈ సంస్కృతిని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, స్వప్న రాజేశ్వర్, శిశు మందిర్ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ప్రబంధకారిని క్రాంతిలాల్, శ్రావణ్, మహంకాళి కృష్ణమూర్తి, రవివర్మ, సర్వేశ్వర్, సతీష్‌గౌడ్, ప్రధానాచార్యులు వీరప్ప, సంస్కార్ విద్యాలయ కరస్పాండెంట్ సీతారామారావు దేశ్‌పాండే, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవసమాజ నిర్మాతలు గురువులు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురుపూజోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంతరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని, గురువు లేకుండా ఏ విద్యార్థి రాణించలేడని అన్నారు. సమాజంలో గురువులకు ఉన్న గౌరవ స్థానం ఎవ్వరికి లేదన్నారు. నాడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారు తల్లిదండ్రులకంటే గురువులనే మొదటగా గుర్తించుకుంటున్నారని తెలిపారు. ప్రతి గురువు విద్యార్థులు సన్మార్గంలో నడిపితే వానే సమాజాభివృద్దిలో కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. విద్యార్థులను బాగా చదువుకునేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదన్నారు. తాను ఎంపీపీగా ఉన్నప్పటినుండి నేటి వరకు ప్రతి ఏటా గురుపూజా వేడుకలను పండగల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ అర్హులైన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. దశాబ్ది కాలంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కఉ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనం తరం నియోజకవర్గ పరిధిలోని 200 ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయునిలు నిర్వహించిన సంస్కృతిక కార్యక్ర మాలు అందర్నీ అలరించాయి. ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ కు పటాన్చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్‌రావు, జెడ్పిటీసీ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, ఆత్మకమిటీ చైర్మెన్ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకుడు దశరథ్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్రరెడ్డి, మండల విద్యా ధికారి పిపి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ప్రైవేటు పాఠశాలల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ సాయితేజ, నియోజకవర్గ అధ్యక్షులు విలియం జేమ్స్, జగన్మోహన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం

**శివ్వంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన రెండు బాధిత కుటుంబాలను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. శివ్వంపేటకు చెందిన ఉప్పరి కిరణ్, ముద్దగళ్ల రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త రెండు బాధిత కుటుంబాలకు 5 వేల రూపాయల చొప్పున 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, వార్డు సభ్యులు వంజరి కొండల్, కోవూరి వెంకటేష్. బి. పోచాగౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, వెంకటేష్, భాను, నాగరాజు, పైనం నవీన్ తదితరులు ఉన్నారు.

## చాకరిమెట్ల దేవస్థానంలో ఎమ్మెల్యే పూజలు



చాకరిమెట్లలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త:**

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో నర్సాపూర్ శాసన సభ్యులు చిలుముల మదన్‌రెడ్డి ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అంతకుముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకడం జరిగింది. దేవాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మణికొండ రాఘవేందర్‌రావు, నవీన్‌రావు, కౌడిపల్లి సంతోష్‌కుమార్, ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రొండ మల్లారెడ్డి**

శివ్వంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త: ఈ నెల 17న హైదరాబాద్ నగరంలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున సహకరించాలని రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రొండ మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సభలో సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు ఇతర అగ్రనేతలు పాల్గొనను న్నారని ఆయన తెలిపారు. సభ విజయవంతం కావడం కోసం జన సమీకరణపై టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా చర్చించడం జరిగిందని మల్లారెడ్డి వివరించారు. 10 లక్షల మందితో జరిగే ఈ బహిరంగ సభను విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ తీవ్రంగా కృషి చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ దేశాన్ని ప్రమాదపు అంచులో నెట్టి వేసిందని రొండ మల్లారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.

## పీఏసీఎస్ ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ ఆవిష్కరణ



నానో డిఏపి ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

రామాయంపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీని ఆవిష్కరించారు. బుధవారం నాడు పట్టణంలోని శారద బంకెట్ హాల్ నందు స్థానిక పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, ఇఫ్కో జనరల్ మేనేజర్ జగన్మోహన్‌రెడ్డి, ఎస్ఎంఎం కృపశంకర్, ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబునాయుడు, డీఏవో గోవింద్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు నానో డీఏపీ ఆవిష్కరణ చేశారు. అలాగే రైతులకు ఉపయోగపడే స్ప్రే మిషన్ ఆవిష్కరించారు. అనంతరం రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నరేందర్, సీఈవో పుట్టి నర్సింలు, నిజాంపేట ఎంపీపీ సిద్దరాములు, కల్వకుంట సొసైటీ చైర్మెన్ అందె కొండల్‌రెడ్డి, తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఆటో, ఏటీఎం వ్యాన్ ఢీ..

**పలువురికి గాయాలు**



సంఘటన స్థలంలో ధ్వంసమైన ఏటీఎం వ్యాన్

**కొల్చారం, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న ఆటో, ఏటీఎం వ్యాన్ ఢీ కొనడంతో పలువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బార్ నెంబర్ మూల మలుపు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదాబాద్ నుంచి వస్తున్న ఏటీఎం డబ్బుల వ్యాన్, మెదక్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలు ఉన్న పలువురికి తీవ్ర గాయాలు కావడంతో మెదక్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**నెఫ్‌తో ఇన్నోవేటివ్ స్కూల్ ప్రోగ్రామ్ అనుసంధానం**

తెలంగాణలోని ఖమ్మం మరియు వరంగల్ జిల్లాల్లో నెక్స్‌నెరర్ జూనియర్ అనే వినూత్న విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు షెల్ మరియు స్మైల్ ఫౌండేషన్ కలిసి వచ్చాయి. మొదటి సంవత్సరంలో ఉభయ జిల్లాల్లోని 70 పాఠశాలలను ఈ కార్యక్రమంలో చేర్చనున్నాయి. షెల్ స్మైల్ ఫౌండేషన్ మొదటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, కేరళ, మరియు తెలంగాణ రాష్ట్రాల్లో నెక్స్‌నెరర్ కార్యక్రమం ద్వారా 25000 మంది పాఠశాల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని ప్రణాళిక చేశాయి.